# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 4 | మార్చి | 2025 | పేజీలు : 17





## వీనుల విందుగా వీరన్న రథోత్సవం

అలరించిన భజన బృందం, కోలాట నృత్యాలు

హాజరైన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్



2 లో





# ఇస్తారా... ఆపుతారా..!

నామినేటెడ్, పార్టీ పదవుల భర్తీ పై ఉత్కంఠ

తుది దశ కు చేరిన వ్యవహారం

పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ రాకతో మార్పులు జరిగే అవకాశం !

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య, కాంగ్రెస్ పదవుల పందేరం తుది దశకు చేరిన వ్యవహారంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ రాకతో సమీకరణలు మారుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ గా ఉన్న దీపాదాస్ మున్షిని ఇటీవల అధిష్టానం తొలగించిన విషయం తెలిసిందే. ఆమె స్థానంలో ఆ పార్టీ సీనియర్ నేత మీనాక్షి నటరాజ్‌ను నియమించడం , ఆమె రాష్ట్రానికి చేరుకోవడంతో పార్టీ , నామినేటెడ్ పదవులు ఇస్తారా...ఆ పుతారా అనే చర్చ పార్టీ నేతల మధ్య కొనసాగుతుంది. అయితే డీసీసీ అధ్యక్ష పదవికి నాయకుడి ఎంపిక తుది దశకు రాగా కొద్ది రోజుల్లోనే డీసీసీ పీఠం ఎవరిదనేది తేలిపోనుంది. ఈ దశలో సమీకరణాలు మారనున్నట్లు పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. నామినేటెడ్ , పార్టీ పదవుల భర్తీ ఆగిపోయినట్లే. మళ్లీ పూర్తి స్థాయి పరిశీలన తరువాత కొత్త అధ్యక్షులతో పాటు నామినేటెడ్ భర్తీ చేస్తారని పార్టీ లో చర్చ సాగుతుంది

మిగతా 2లో..

---

పాలకుర్తి మండలానికి చేరిన

## గోదావరి జలాలు

ఫలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి

రైతులకు అండగా ప్రజా నేత

పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు చర్యలు

దేవాదుల కాలువ పాలకుర్తి ద్వారా మండలానికి చేరిన గోదావరి జలాలు

ఆనందోత్సవాలతో రైతులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

7 లో





2 లో

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల మృతి

రాంపూర్ సమీపంలో ప్రమాదం

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి

## ఓర్వలేక బిజేపి, బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు

రేవంత్ రెడ్డి కృషి వల్లనే మామునూరు ఎయిర్‌పోర్ట్

ఇప్పుడు కాజీపేటకు రైల్వే డివిజన్ తేవడానికి ఢిల్లీకి వెళ్లుతున్నాం

ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పాటు అవుటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తాం

త్వరలో టూరిజం హబ్ గా వరంగల్

స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్న నేతలు

3 లో





## ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల మృతి

### రాంపూర్ సమీపంలో ప్రమాదం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, మార్చి 03 మేజర్ న్యూస్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందారు. కమలాపూర్ రాంపూర్ రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సోమవారం రాత్రి ఎనిమిది గంటలకు మీనాజీపేటకు చెందిన పింగిలి రాజిరెడ్డి, నరసింహారెడ్డి, పంబపూర్ చెందిన సతీష్ ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా రాంపూర్ సమీపాన ఎదురెదురుగా ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో పింగిళి రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, సతీష్ లు మృతి చెందారు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



# ఇస్తారా....ఆపుతారా

మొదటి పేజీ తరువాయి..

ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియలో డీసీసీ అధ్యక్షుడి భూమిక కీలకమవుతుంది.ఈ నేపథ్యంలో అధికార పార్టీలో డీసీసీ అధ్యక్షుడి హోదా కోసం పలువురు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజ్ రాష్ట్రానికి చేరుకోవడంతో ఉమ్మడి జిల్లా పార్టీలోనూ ఆమె ప్రభావం పై జోరుగా చర్చ సాగుతుంది.

**రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ రాకతో...**

పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ రాకతో ప్రధానంగా కీలక డీసీసీ అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల భర్తీలో ఈ చర్చ సాగుతుంది. గత ఇన్ చార్జ్ హయాంలో దాదాపు ఈ అంశం కొలిక్కి వచ్చిందని, ఇక నిర్ణయం వెలవడమే తరువాయి అన్న ప్రాయం పార్టీలో వ్యక్తమైంది. తాజాగా మారిన పరిస్థితుల నేపథ్యంలో కొత్త ఇన్ చార్జ్ బాధ్యతలో కుదట పడిన తరువాత కొద్ది రోజులకే ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. గాంధీ కుటుంబానికి వీర విధేయురాలిగా ఉన్న మీనాక్షి నటరాజన్ పూర్తి స్థాయిలో పరిశీలన చేసిన తరువాతే కొత్త అధ్యక్షులను, పదవుల భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తంగా కొత్త ఇన్ చార్జ్ రాకతో పార్టీలో ఎలాంటి వ్యవహారాలు చోటు చేసుకుంటాయోనని పార్టీ కార్యకర్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## మాకు న్యాయం చేయండి

### పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద రేషన్ డీలర్ల ధర్నా

పరకాల, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా డైరెక్ట్ గా సరఫరా చేయడం వల్ల రేషన్ బియ్యం తక్కువగా వస్తుందని దీని వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పరకా ల, శాయంపేట, కమలాపూర్, నడికూడ, ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పరకాల ఎంఎల్ఎస్ పాయింట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువగా బియ్యం రావడం వల్ల డీలర్లు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా విజిలెన్స్ వారు తక్కువగా ఉందని కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. తమకు న్యాయం జరిగే వరకు బియ్యాన్ని దిగుమతి చేసుకోమ ని గోదామ్ ఇన్ చార్జ్ కు తెలిపారు. కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి ఎస్ . మల్లయ్య, సార్వేశం, దుప్పటి సాంబశివుడు పాల్గొన్నారు.



# వీనుల విందుగా వీరన్న రథోత్సవం

### అలరించిన భజన బృందం,కోలాట నృత్యాలు

### హాజరైన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్

కురవి, మార్చి 3,మేజర్ న్యూస్ (సూర్య):శివాంశ సంభూతుడు ప్రళయ కాల రుద్రుడు భద్రకాళి సమేత వీరభద్రుని కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజు సోమవారం అఖండ భక్త జనసందోహం నడుమ దీపకాంతులు దేదీప్యమానంగా వెలుగొందుతుండగా హరివిల్లును విరిసి రంగు రంగులు పులిమిన రథం పై స్వామి వారిని, అమ్మవారిని ఆసీనులను చేసి అంగరంగవైభవంగా భక్తులు జై వీరభద్ర అంటూ జేజేలు పలుకుతుండగ శోభాయమానంగా రథో త్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామి వారికి తెల్లవారుజామున అభిషేకములు, నిత్యోపాసన, బలిహరణ నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. రథోత్సవం సంద ర్భంగా ఆదివారం నుండే భక్తులు దేవ స్థానానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. నింగిన తారలు రథం గోపురాన్ని తాకి మిరు మీట్లు గొలపుతూ స్వామివారు రథ యాత్ర సాగింది.కోలాటాలు, భజన బృందం,పోతారాజుల వేశాధారణ రథోత్సవం లో ప్రతేక ఆకర్షణంగా నిలిచాయి. అపురూప దృశ్యం చూడగానే భక్తులు భక్తి భావం తో తన్మయం చెందారు. రథసేవ కోసం ప్రత్యేక పూలచే అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో ఏడవ రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కురవి మండల కేంద్రంప్రధాన రహాదారి అశేష భక్త జనంతో కిటకిట లాడింది. గ్రామం పండుగ వాతావర ణాన్ని సంతరించుకుంది. రథ





మహోత్సవానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్ పాల్గొని జై వీరభద్ర అంటూ రథాన్ని లాగారు.

**సకల పాప నివారణం.**

స్వామి వారి రథాన్ని లాగితే గత జన్మ పాపాలతో పాటు, ఈ జన్మలో పాపాలుకూడా తొలగుతా యని భక్తుల నమ్మకం. రాష్ట్రం నలుమూలలనుండి భక్తులు తరలి వచ్చారు. స్వామి వారి రథాన్ని గ్రామ పుర వీధుల గుండా ముందుకు నడిపిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్



రెడ్డి , ఆలయ ఈఓ సత్యనారాయణ , ధర్మ కర్తల మండలి సభ్యులు గ్రామపెద్దలు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## కోట గుళ్ళలో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి దంపతుల పూజలు



గణపురం రూరల్ , మార్చ్ 03మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, సుచరిత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దంపతులను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ ఐ సాంబమూర్తి జన్మదిన సందర్భంగా అర్చకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## అక్రమ గోవులను తరలిస్తున్న ముఠాను పట్టుకున్న సీఐ, ఎస్. ఐ.లను సన్మానించిన మండల బిజెపి పార్టీ



ఏటూరునాగారం. మార్చి 3 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండలం వై జంక్షన్ పరిధిలో గత రెండు రోజుల కిందట చత్తీస్గడ్ చర్ల నుంచి అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్నందుకు గాను సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజోద్దీన్ లను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం జిల్లా కౌన్సిలర్ నెంబర్ గద్దల హరిబాబు మండల ప్రధాన కార్యదర్శులు గద్దల ప్రణయ్, కర్నే సంపత్ మాజీ మండల అధ్యక్షుడు గాడిచర్ల రాజశేఖర్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వై.శ్రీను యువ మోర్చా మండల అధ్యక్షుడు పెయ్యల రాకేష్,గడ్డం శ్రీధర్, బొల్లె శ్రీను లొట్ట పిట్టల అజిత్, బోడరాజు తదితరులు పాల్గొన్నారు




# కోటగుళ్ల కు బంగారు ఆభరణాలు

## బహూకరించిన ఎన్ ఆర్ఐ దంపతులు



గణపురం రూరల్ మార్చి 0 3 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు రూ. ఒక లక్ష 21 వేల విలువైన రెండు బంగారు గొలుసులను గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి జగన్ మోహన్ రావు ఉదయలక్ష్మి దంపతుల కూతురు, అల్లుడు అమెరికాలోని కాలిఫోర్నియా షానోజ్ లో నివాసం ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణ శిల్పా చౌదరి దంపతులు సోమవారం స్వామివారికి అమ్మవారికి బహూకరించారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం బంగారు అభరణాలను స్వామివారికి అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి బంగారు అభరణాలు అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులకు కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.





## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చేసి

# ఓర్వలేక బిజేపి, బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిజేపి బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని హనుమకొండ జిల్లా అధ్యక్షులు , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో నాయిని రాజేందర్ రెడ్డి ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కెఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కృషి వల్లనే మామునూరు ఎయిర్ పోర్ట్ వచ్చిందని తెలిపారు. ఇ ప్పుడు కాజిపేట కు రైల్వే డివిజన్ తేవడానికి



ఢీల్లీకి వెళ్లుతున్నామని చెప్పారు. ఎయిర్ పోర్ట్ విస్తరణ కు అవసరమైన 256 ఎకరాల భూసేకరణ కు రూ.205 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని పాకిస్తాన్‌తో పోల్చడం చాలా భాదాకరమన్నారు. ఢీల్లీలో అంబేద్కర్ బొమ్మ ను తీసివేయడం చాలా దుర్మార్గమన్ననారు. విద్య, వైద్యం మీద కూడా చాల ఇంట్రస్ట్ చూపెడుతున్నామని రైతు రుణ మాఫీ అన్ని చేస్తున్నామన్నారు. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు ఆస్తులు కూడా బెట్టుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం , మంత్రులు ఒక గొప్ప నిబద్ధతో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని



చెప్పారు. మంత్రులు , ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అందరం కలిసి కట్టుగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. వరంగల్ సీపీ అంబర్ కిషో ర్ ఝా కి విజ్ఞప్తి చేస్తున్న మొన్న ఎలక్షన్ కోడ్ ఉన్న కూడా బిజేపి నాయకులు టెంటులు వేసుకొని సంబరాలు జరుపుకున్నారని వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేసిపెట్టుబడిదారులను సకల సౌకర్యాలు కల్పిస్తడంతో సౌత్ కొరియా దేశం నుంచి పెట్టుదారులు పెట్టేందుకు వస్తున్నారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.





# సాగునీటి సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 04 మేజర్ న్యూస్; రానున్న 10 రోజులు పంటలకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తుకుండా నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి పంటలకు సమృద్ధిగా సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాల పరిశీలన, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్, ఉద్యాన, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వేసవిలో పంటల ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలో పంటలకు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలన, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు చర్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టే ముఖ్యమైన అంశాలపై అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించాలని, ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఇరిగేషన్ ఈఈలు తిరుపతి, యాదగిరి బసవ ప్రసాద్ గౌడ్, ఉద్యాన అధికారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం చేసిన యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి



నర్సంపేట, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య): నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి మృతి చెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్,బత్తిలి మహేష్,బేతి భరత్,స్వామి, రవి, దీక్షపతి, కళ్ళపెల్లి రాజేష్, అరుణ్, అరవింద్, రఘు,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి



### నిరంతరం పర్యవేక్షించాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 03 మేజర్ న్యూస్: ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని నిరంతర పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొసం ప్రతిపాదనలు ఇవ్వడం, నూతన రీచ్లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ తదితర అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగే ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్ల ఏర్పాటుకుప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్



చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు , ఇరిగేషన్ ఈఈలు పరశురాం, యాదగిరి, తిరు పతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య
### మండలాల్లో ఉపాధి హామీ పనులు,
### పురోగతిపై అధికారులతో సమీక్ష

హనుమకొండ, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల న్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి




**- జిల్లాలో పరీక్షలకు హాజరుకానున్న 3793 మంది విద్యార్థులు**

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ములుగు రూరల్, మార్చ్ 3 ( మేజర్ న్యూస్ సూర్య) : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖ ల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి 20వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయని, ప్రతీరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షలకు 3793మంది విద్యార్థులు హాజరు కానుండగా, 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రత్యేకంగా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# పంటలను సంరక్షించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి

**వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**రిజర్వాయర్ ల నీటిని సమర్థవంతంగా వినియోగించాలి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ములుగు, సూర్యప్రతినిధి మార్చి 3 (మేజర్ న్యూస్ సూర్య) యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా చేపడుతాం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా చేపడతామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగునీరు, రెసిడెన్షియల్ స్కూల్స్ పనితీరు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జనగామ కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని, రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణ సమర్ధవంతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సాగునీరు నిర్వహణ రెసిడెన్షియల్ హాస్టల్స్ పనితీరు సమర్ధవంతంగా నిర్వహిస్తూ, ప్లాస్టిక్ ను నిరోధించాలన్నారు . వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూవాట్సాఫ్ గ్రూప్ ద్వారా సాగునీటి నిర్వహణ తీరు



ఎప్పటికప్పుడు తెలపాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖ అధికారి సుధీర్, విద్యుత్ శాఖ అధికారి వేణుమాధవ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.





## నాగుర్ల ను శాలువాతో సత్కరించిన గందె వెంకన్న



పరకాల, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ - హనుమకొండ జిల్లాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడి గా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్ల ను సోమవారం అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గందె వెంకన్న మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ రంగంలో వరంగల్, హనుమ కొండ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేష న్ కి ఎనలేని సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తూ ఎరువుల, పురుగు మందులు ,విత్తన దుకాణాల యజమానుల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అను నిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.



ఏప్రిల్ 16 అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ కోసం

అయ్యప్ప మాల దారణ ధరించిన స్వాములు



ఏటూరునాగారం. మార్చి 3మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఏప్రిల్ 16 రోజున ఉదయం 11 గంటల 8 నిమిషాలకు దివ్య సుముహూర్తంను అయ్యప్ప ఆజ్ఞానుసారం వేద పండితులు నిర్ణయించినారు. ఇట్టి అయ్యప్ప విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం దిగ్విజయం చేయాలని ద్రుడ సంకల్పంతో, నేను సైతం స్వామి సేవలో అంటూ ముందుకు వచ్చి సోమవారం రోజున ఉదయం హరిహర క్షేత్రం వరంగల్ లో మాలాధారణ దీక్ష తీసుకున్న అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొల్లాని గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ గురు స్వామి కోశాధికారి పర్వతాల లాలయ్యా గురుస్వామి వసంత రమేష్ గురు స్వామి కునారపుసత్యనారాయణ గురుస్వామి బట్ట నరసింహారావు( బి ర బిర)గురుస్వామి మైనర్ గురుస్వామి ఎస్ టి ఓ రాజు స్వామి కార్తీక్ స్వామి ఆకుల రంజిత్ స్వామి సతీష్ స్వామి కుమార్ స్వామి శ్రీను స్వామి తదితర మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు



కన్నాయిగూడెం, మార్చి 03(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో నిర్వహించిన 7వ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ లో కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి కేజీబీవీ విద్యార్థినులు పాల్గొని బహుమతులు గెలుచుకోవడం జరిగిందని స్పెషల్ ఆఫీసర్ అశ్విని తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం బంగారు పతకం –12,రజత పతకం –7,కాంస్య పతకం –8 సాధించడం జరిగింది. రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు వచ్చేలా విద్యార్థినులను తీర్చిదిద్దుతామన్నారు.




# అన్నదాతను ఆదుకోవాలి



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పర్వతగిరి (మార్చి 3 )సూర్య న్యూస్ : కానరాని ఎస్సారెస్పీ నీళ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న రావూరు రైతులు దగ్గరికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం పంట క్షేత్రాలను సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించినారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాగునీరు లేక బోర్లు పడక అరి గోసలు పడుతున్న అన్నదాతకు అండగా ఉంటామని మాట ఇచ్చారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండి పోతుందని చేసేది ఏమి చావే మాకు శరణ్యం అఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీలకు అతీతంగా రైతుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరినారు. గ్రామానికి వెళ్లి వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.వర్ధన్నపేట నియోజకవర్గం లో ఎండాకాలం కూడా చెరువులు మెత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఈ ఆకేరు వాగు చెక్ డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని ఈ చెక్ డ్యామ్ మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం,సోమారం జామస్థాన్ పురం, మడిపల్లి, గుర్తూరు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల



చేయాలని కోరారు . కార్యక్రమంలో పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు. ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ వైస్ ఎంపీపీ . మాజీ ఎంపీపీ కమలా పంతులు. మాజీ సర్పంచులు చింతపట్ల మారుతి సోమేశ్వరరావు. బండి సంతోష్. ఆమడగాని రాజు యాదవ్ విజయ్ మాడుగుల రాజు ఎంపిటిసి పర్వతగిరి ఉప సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్లు ఆమ్లా నాయక్. నరేష్. . సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ. పార్టీ గడ్డి యాకయ్యా మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్. మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చీల సదస్సును జయప్రదం చేయండి

పిలుపునిచ్చిన రైతు సంఘాలు



ఏటూరునాగారం.మార్చి 3మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మహా మిర్చి పంట క్వింటాకు రూపాయలు 25000 ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎటు నాగారం కేంద్రంగా కోల్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ నాయకులు కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా రైతు అధ్యక్షులు వడకాపురం సారయ్య మాట్లాడుతూ ములుగు జిల్లాలో మిర్చి పంట 25వేల ఎకరాలకు పైగా రైతులు గత రెండు సీజన్లుగా మిర్చి పంటను సాగు చేస్తున్నప్పటికీ కనీస మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని చీడ, పీడల ,వంటి నల్లి తెగుళ్ళ వంటి రోగాలు సోకి పంట దిగుబడి రాకపోవడం, మిర్చి రైతులు పూర్తిగా కంగుతిన్నారని, క్వింటాకు 25000 పలకవలసిన మిర్చి ధరలు కింటాకు 12000 నుండి 13వేలవరకు మిర్చి ధరలు పడిపోవడం, పెట్టిన పెట్టుబడులు రాక మిర్చి రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, దుక్కి దున్ని మొక్క నాటిన నుండి మొదలుకొని పంట చేతికి అందే వరకు ఒక ఎకరానికి పెట్టుబడి ఖర్చు 2 లక్షల నుండి మూడు లక్షల వరకు పెట్టుబడి ఖర్చు అవుతుందని దిగుబడులు మాత్రం ఎకరానికి 10 నుండి 15 కింటాలు కూడా రాకపోవడం వచ్చిన పంటకు సరైన రేటు పలకకపోవడం వలన మిర్చి రైతులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు, మిర్చి ఎగుమతులు విదేశీ మారక నిల్వలు పెంచుకున్న ప్రభుత్వం ఆపదలో ఉన్న మిర్చి రైతులకు కనీస మద్దతు ధర నిర్ణయించడం లేదు, కేంద్ర ప్రభుత్వం వెంటనే మిర్చి ఏగుమతలకు అనుమతి ఇవ్వాలి కింటాకు 25000 ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నా ఫీడ్ మార్ఫెడ్ సంస్థల ద్వారా కొనుగోలు చేసి రైతు ఆత్మహత్యల నుండి మిర్చి రైతులను కాపాడాలి అని అన్నారు, మిర్చి రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లాస్థాయి రైతు సదస్సు వెంకటాపురం మండలంలో జరుగుతున్నది కావున ఈ సదస్సుకు ఆయా మండలాల నుండి పెద్ద సంఖ్యలో మిర్చి రైతులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని రైతు నాయకులు పిలుపునివ్వడం జరిగింది ఈ సదస్సుకు రైతు సంఘం నా రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు (రాష్ట్ర కమిటీ నాయకులు), తుమ్మల వెంకట్ రెడ్డి (జిల్లా కమిటీ నాయకులు) ఎంపీ గఫూర్ పాషా హాజరు కావడం జరుగుతుంది , అని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఏం డి యాకూబ్, సంతోష్ ,కాసిం, అన్వర్, సురేందర్, సత్యనారాయణ, చిరంజీవి, తదితరులు రైతులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలానికి చేరిన గోదావరి జలాలు



**ఫలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి**

**రైతులకు అండగా ప్రజా నేత**

**పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు చర్యలు**

**దేవాదుల కాలువ ద్వారా పాలకుర్తి మండలానికి చేరిన గోదావరి జలాలు**

**ఆనందోత్సవాలతో రైతులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు**

పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య): రైతన్నలకు అండగా నిలుస్తూ అన్నదాతల కళ్ళలో ఆనందాన్ని చూడాలన్న దృఢ సంకల్పంతో అడుగు ముందుకేసింది. పాలకుర్తి నియోజకవర్గం అన్నదాతలకు అండగా, ప్రశ్నించే గొంతుకగా రైతుల పక్షాన నిలబడి అధికారులతో కొట్లాడి గోదావరి జలాలను సాధించుకున్న యువనేత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. నీటిపారుదల శాఖ అధికారులను నిత్యం సాగునీటి విడుదలకై ప్రశ్నిస్తూ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందిస్తూ రైతన్నలకు ప్రజానేత, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండగా నిలిచారు. గత పది రోజులుగా దేవాదుల కాలువలో సాగునీరు లేకపోవడంతో రైతులు సాగునీరును విడుదల చేసి పంటలను కాపాడేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని రైతులు కోరారు. సాగు నీటిని విడుదల చేసి పాలకుర్తి నియోజకవర్గం అన్నదాతలను ఆదుకోవాలని, పంటలకు గోదావరి జలాలు అందించాలని దృఢ సంకల్పంతో స్టేషన్ ఘన్పూర్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి మండలానికి దేవాదుల నుండి గోదావరి జలాలను అందించేందుకు అహర్నిశలు కృషి చేశారు. మండలానికి దేవాదుల వరద కాలువ ద్వారా గోదావరి జిల్లాలో అందడంతో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి వల్ల గోదావరి జలాలు రైతులకు అందితే, ప్రతిపక్షాలు గొప్పలు చెప్పుకుంటూ సంబరాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ రైతాంగాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. సాగునీటి విషయంలో రాజకీయాలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించడం ప్రతిపక్షాలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, ఈరవెన్ను గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమనారాయణ, అనుముల అంజిరావు, కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.



# ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు అర్హత సాధించిన పోగుల అక్షయ



నర్సంపేట, మార్చి 3,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కి గ్రామ విద్యార్థిని పోగుల అక్షయ అర్హత సాధించారు.ఎనిమిదో తరగతి చదువుతున్న పోగుల అక్షయ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం స్వరూప తెలిపారు. దీని ద్వారా విద్యార్థికి ఆర్థికంగా లబ్ది కలుగుతుంది అని అన్నారు. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా రూ.12వేలు నగదును ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోగుల అక్షయని హెచ్ఎం స్వరూప,ఉపాధ్యాయ బృందం అభినందించారు. మిగతా విద్యార్థులు అక్షయని స్ఫూర్తిగా తీసుకుని స్కాలర్ షిప్ లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అర్జున్ సాగర్, వేణు బాబు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ, శ్రీలత, కరుణాకర్ పాల్గొన్నారు.

# మిస్టరీ హత్య కేసును ఛేదించిన పోలీస్ అధికారులకు నగదు పురస్కారం




పరకాల, మార్చి03, మేజర్ న్యూస్ సూర్య: గత రెండు సంవత్సరాలు మిస్టరీగా మిగిలిపోయిన కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసిపి సతీష్బాబుతో పాటు శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్ధురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించక పోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కు అప్పగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైన శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు ఆభరణాల కోసం అదే గ్రామానికి చెందిన ఇంటి రాజిరెడ్డి హత్య గురైన వృద్ధురాలిని తీసుకువెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తులో బయటపటడంతో వృద్ధురాలని హత్య చేసిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉండి పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈహత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమములో డిసిపి రవీందర్ పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



**స్వామికి తలంబ్రాలు పోస్తున్న పురోహితులు**

**స్థానికఆలయలో 23వ వార్షికోత్సవ వేడుకలు**

తొర్రూర్ మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ భూ నీలా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఆలయ కమిటీ వికాస తరంగిణి శాఖ నిర్వహణలో 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ లా స్థానాచార్యులు ఓలేటి యాదగిరాచార్యులు ప్రధానార్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యుల వేద మంత్రములతో ఘనంగా నిర్వహించారు.సాయంత్రం 7 గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవం జరిగింది ఈ భక్తులను ఉద్దేశించి ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు గీతా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం మరువలేనిదన్నారు. భక్తుల సహకారం నూతన గదుల నిర్మాణం అనుకున్న దాని కన్నా ఎక్కువ అయినా విజయ వంతంగా నిర్మాణం జరిగింది ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.గత రెండు సంవత్సరముల నుండి భక్తుల వివాహ వార్షికోత్సవ పుట్టినరోజు ల పవిత్ర మాసాల సందర్భంగా గానిభ క్తుల సహకారం తో విజయవంతంగా నిర్వహిస్తున్న 'శాశ్వత శని ఉపహార ప్రసాద కైంకర్య సేవ' ప్రతి శనివారం శనివారం నిర్వి ఘ్నంగా కొనసాగుతుంది అలాగే మన శ్రీవారు అలంకార ప్రియులు కావున ప్రతి శనివారం స్వామివారికి పూలంగి సేవ దిగ్విజయంగా కొనసాగుతుంది ఇదంతా భక్తులు సహకారమే భక్తులే లేకుంటే ఒక విధంగా భగవంతుడే లేడు భక్తికి అలా లొంగుతాడు ఈశ్వరుడు కావున మన ఇళ్లలో జరిగే శుభకార్యాల రోజున గాని పెళ్లిరోజులు గాని వివాహ మహోత్సవంలో గాని మీరు ఇట్టి సేవలో కైంకర్య సేవలో తరించ వచ్చును ఆలయానికి సహకరించిన అందరిని పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.స్వామి వారి సేవలో ఆలయ స్థానాచార్యులు ఓలేటి యాదగిరిరాచార్యులు ప్రధానార్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యుల కు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు కళ్యాణ మహోత్సవాన్ని వివాహ తంతు ను వేదో క్తంగా చేపట్టి,తీర్ధ ప్రసాదములు వితరణ చేసారు. ఈ కార్యక్రమం లో డా కే రాజేందర్ రెడ్డి, డా. కే యాదగిరి రెడ్డి,ఎన్. కృష్ణమూర్తి,వెంకట్ రెడ్డి,కే శ్రీనివాస్ కే. ప్రభాకర్ గీతారెడ్డి,శారద, లక్ష్మీ,ప్రసూనా, రేణుక, విజయలక్ష్మి, శశికళ,గీతా రాణి,తదితరులు పాల్గొన్నారు.



# గొత్తి కోయ గూడాలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు**

ఏటూరునాగారం మార్చి 3మేజర్ న్యూస్ సూర్య: గోత్తికోయ గుడాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఐ. టి. డి.ఏ.రాజకుమార్ కి గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమటరఘు గోత్తికోయగూడెం వాసుల సమస్యలు విన్న ఐటీడీఏ ఏవో రాజకుమార్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారిస్తమన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు



**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి3,మేజర్ న్యూ స్ (సూర్య ): చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరుఅందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండి పోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పై విషయాల గురించి సమావేశం నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులాలు రెసిడెన్షియల్ పాఠశాలలను రెగ్యులర్ గా చెక్ చేయాలని, జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ లను తనిఖీ చేసేందుకు టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించాల న్నారు.ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ, వ్యవసాయ, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ , మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదన కలెక్టర్ జి సంధ్యారాణి లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 88 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించలేదో దరఖాస్తుదారునికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లేని ఎడల వచ్చిన దరఖాస్తు మళ్లీ మళ్లీ వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు గ్రీవెన్స్ పోర్టల్ లో ఉన్న వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా శాఖ అధికారులు పాల్గొన్నారు.





### నీట్ 2025 పరీక్ష నిర్వహణ కై

# కేంద్రాలను గుర్తించండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: మే 4 న జరిగే జాతీయ అర్హత , ప్రవేశ పరీక్ష నీట్ 2025 కి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు నీట్ 2025 నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల ఎంపిక పైన అలాగే అందులో ఉండాలిసిన సౌకర్యాల గురించి సోమవారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశాన్ని ఏర్పాటు చేసారు . ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4 న జరిగే నీట్ పరీక్ష కోసం జిల్లా లో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ముందుగా కనీసం 20 గదులు ఉండే ప్రభుత్వ పాఠశాలలను గాని కళాశాలలను గాని ఎంపిక చేయాలని డిఈఓ కి తెలిపారు .మొత్తం 4 కేంద్రాలు అవసరమని, విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్,తాగు నీరు, సీసీటీవీ లు,వికలాంగ అభ్యర్థులు వచ్చేందుకు ఇబ్బంది లేనటువంటి సరైన సదుపాయాలు గల 4 కేంద్రాలను గుర్తించి క్షేత్ర స్థాయిలో కూడా పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు . సమావేశం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏ. ఓ మన్సూర్,డి ఈ ఓ రమేష్ పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు

**రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి**

**యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**




హనుమకొండ, మార్చి 03, మేజర్ న్యూస్ సూర్య: చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ పేర్కొన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, దేవాదుల సీఈ అశోక్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు




## ఉత్తమ సమాజ నిర్మాణంలో

# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 03 మేజర్ న్యూస్:ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు రోజుల ఇండక్షన్ ట్రైనింగ్ భాగంగా ముగింపు కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రవిజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అన్ని వృత్తుల కన్నా చాలా గొప్పదని మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నూతనంగా ప్రభుత్వ సర్వీసులోకి వచ్చి కావున నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. పిల్లలకు ప్రాథమిక స్థాయిలో చదవడం రాయడం లెక్కించడం ప్రక్రియలు సాధించేలా విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులను మౌలిక భాష గణిత సామర్థ్యాలను సాధించేలా విద్యార్థులు గణిత చతుర్విధ ప్రక్రియలు సాధించేలా అభ్యసన ఫలితాలను సాధించే దిశగా బోధన వ్యూహాలు ఉండాలని సూచించారు. క్వాలిటీ కోఆర్డినేటర్ లక్ష్మణ్ మాట్లాడుతూ బోధనలో సాంకేతికతను ఉపయోగించినట్లయితే మరింత సమర్థవంతంగా విద్యార్థులకు బోధించవచ్చని విద్యా ప్రమాణాల ఆధారంగా బోధన కొనసాగించాలని నిర్మాణాత్మక సంగ్రహణాత్మక మూల్యాంకనం ద్వారా విద్యార్థులలో అభ్యసన ఫలితాలను అంచనా వేసి వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు తోడ్పడాలని తరగతి గదిలో ఉపాధ్యాయుడు విద్యార్థి స్థాయిని తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రణాళిక తయారు చేసుకొని విద్యా బోధన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో విషయ నిపుణులుగా రామయ్య స్వామి, మధుసూదన్, రఘునందన్, శ్రీకాంత్, గణేష్ మల్లికార్జున్, ఈశ్వర్ వీరితోపాటు జిల్లాలో 143 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మృతుడు రవి కుటుంబానికి అండగా ఉంటా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 03,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అప్పుల బాధతో ఇటీవల మృతి చెందిన మృతుడు రవి కుటుంబానికి అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. సోమవారం మృతుడు బండారు రవి యాదవ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.మృతుడు రవి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చి,ధైర్యంగా ఉండాలన్నారు.రవి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం ఎంఎల్ఏ మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ మండల నాయకులు చిగురు మామిడి కుమారస్వామి,నుదరబోయిన ఓం ప్రకాష్, పత్తి తిరుపతి, చిగురు మామిడి రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సహకరించాలి





## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి03, మేజర్ న్యూస్ సూర్య: మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధికి సహకరించాలి అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే రేవూరి నివాసంలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భాగంగా భూమిని కోల్పోయిన గాడే పల్లి, గుంటూరు పల్లి రైతుల తో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూభూ సర్వేకు సహకరించాలని,భూసేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు అందించే పరిహారాన్ని ఇప్పిస్తామని రైతులకు తెలిపారు.రైతులు ప్రభుత్వానికి సహకరించి భూసేకరణలో ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా అధికారులకు ప్రభుత్వానికి సహకరించి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి తమవంతుగా రైతులు సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంతో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణ భూసేకరణ 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లడం జరిగిందని అన్నారు. సమావేశంలో రైతులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి



జఫర్ గడ్, మార్చి 3 మేజర్ న్యూస్ సూర్య: టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని అవోపా (ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ) మండల శాఖ అధ్యక్షులు సురేష్ సూచించారు. మండలంలోని టీబీ తండా శివారులో గల మా ఇల్లు ప్రజాధరణ ఆశ్రమంలోని ఇంటర్ ,టెన్త్ చదువుచున్న విద్యార్థులకు సోమవారం అవోపా మండల శాఖ పరీక్షల మెటిరీయల్ ను అందచేసింది.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు గాదె ఇన్నయ్య పుష్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవోపా అధ్యక్షులు మాట్లాడుచూ విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఎవరైతే సమయాన్ని వృధా చేయకుండా ఇష్టపడి చదువుతారో వారే విజయపథానికి చేరుకుంటారని, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా విద్యార్థులు పరీక్షలను రాయాలని సూచించారు.సేవా కార్యక్రమంలో భాగంగా అవోపా మండలంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆశ్రమ నిర్వాహకురాలు గాదె పుష్ప మాట్లాడుచూ ఆశ్రమంలోని విద్యార్థులకు అవోపా మండలశాఖ వారు ప్రతి ఏడాది పరీక్షల మెటీరియల్ ను అందిస్తున్నట్లు ఆమె విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అవోపా ఉపాధ్యక్షులుబెలిదె చందర్ ,దొడ్డ రాజ్ కుమార్ ,దాంశెట్టి సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్ , బజ్జూరి సంతోష్ ,బజ్జూరి సుధీర్ , బెలిదె హరిశంకర్ , పట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నాగూర్ల కు ఘన సన్మానం

పరకాల, మార్చి03, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ సీడ్ డీలర్స్ జిల్లా అధ్యక్షులుగా నాగూర్ల వెంకటేశ్వర్లు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు నాగూర్లను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రైతులు సురావు బాబురావు, గూండా సత్యనారాయణ లు శుభాకాంక్షలు తెలిపి శాలువతో నాగూర్లను సన్మానించారు.

## నియోజక వర్గ స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### టోర్నమెంట్ నిర్వహణకు రూ.30 వేలు సహాయం చేసిన అల్లం బాలకిషోర్ రెడ్డి



గీసుగొండ మార్చ్ 3 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొమ్మాల గ్రామంలోని అపెక్స్ ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.టోర్నమెంట్ను మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లం మర్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ కు సంబంధించిన ట్రోఫీలను ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ,క్రీడలు ఒత్తిడిని దూరం చేస్తాయని అన్నారు.కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు హలావత్ బద్రు,బదావత్ నరసింహ, వివేక్ చౌదరి పాల్గొన్నారు. అలాగే రవీందర్,కనకయ్య,ఉదయ్,వివిధ గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 03,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని చిన్నకోడేపాక గ్రామంలో 2002-03 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జెడ్పీఎస్ఎస్ చిన్నకోడేపాక గ్రామంలో చాలా ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా 22 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులు ఆనాటి చదివిన రోజులను,జ్ఞాపకాలను అలాగే ఉపాధ్యాయులతో,పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అలాగే ఇప్పుడు వారు చేస్తున్నటువంటి వృత్తిని,కుటుంబ వివరాలను ఒకరికొకరు పంచుకొని రాబోయే రోజులలో మనమంతా ఒక కుటుంబం లాగా ఉండాలని,ఏ స్నేహితునికి కష్టమొచ్చినా అందరం భరోసా ఇవ్వాలని కలిసి మెలిసి కొనసాగాలని విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న గురువులు ఆనాడు చదువులు నేర్పితే ఈరోజు జీవిత పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు సాంబలింగాచారి, నరేందర్ రెడ్డి,యాదగిరి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జితేందర్, దేవేందర్ రెడ్డి, సురేష్,యాసీన్, సత్యనారాయణ, కొమురరెడ్డి, కుమారస్వామి,లక్ష్మి ఆనాటి అటెండర్ భాస్కర్ తో పాటు పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గురుకుల విద్యాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల మార్చి03, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గురుకుల విద్యాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం ఆత్మకూరు మండలం గుడేప్పడ్ లోని పెద్దాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహం నందు అన్యువల్ డే సెలబ్రేషన్ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే రేవూరి కార్యక్రమాన్ని ప్రారంభించి, చిన్నారులు చేసినటువంటి నృత్యాలను తిలకించారు.అంతకుముందు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యుత్ లైట్లు, వాటర్ మోటర్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూతల్లిదండ్రులకు ఆస్తులు పిల్లలే అని తల్లిదండ్రుల ఆశయాలకు పునాదులు మీరే అని వారి ఆశయాలకనుగుణంగా చదువుకొని నెరవేర్చే బాధ్యత మీదే అని అన్నారు.గురుకుల విద్యాలయాలు విజ్ఞాన భాండాగారాలు





తల్లిదండ్రులను మరిపించేలా ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయం అని తెలిపారు. తల్లిదండ్రుల కన్నా గురువులే మిన్న అని విద్యార్థులకు సూచించారు.విద్యార్థినిలు జాగ్రత్త గా ఉండాల్సిన బాధ్యత ఉందని,పట్టుదలతో ఉపాధ్యాయుల సూచనలతో ముందుకు పోతూ మంచి భవిష్యత్తును ఎంచుకోవాల్సిన దశ అని అన్నారు.మహిళా సాధికారితకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని,మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడి ఉన్నత స్థాయిలో ఉండేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ గురుకుల విద్యాలయాలలో. చదువే విద్యార్థిలకు ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్యంగా ఉంటే, చదువుపై దృష్టి పెడతారని మంచి ఆహారం అందించాలని మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రైవేటు భవనాలలో ఉన్న గురుకుల పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాలలో మంజూరి ఇచ్చారని త్వరలో పరకాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలో మీరు చదువుకొని ఉన్నత ప్రమాణాలతో విద్య పొందబోతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలకు పెద్ద పీట వేస్తుందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర ..ఒక కుటుంబంలాగా చదువుకునేల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండబోతున్నాయని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గురుకుల పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని,పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి అన్నారు.

---

## రవి కుటుంబానికి అండగా ఉంటాం

### పరకాల డిపో మేనేజర్ రవిచందర్

### రవి కుటుంబానికి 30 వేల ఆర్థిక సాయం



గణపురం రూరల్ మార్చి 03 మేజర్ న్యూస్ సూర్య: ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన పుప్పాల రవి కుటుంబానికి అండగా ఉంటామని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలో రవి కుటుంబాన్ని ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి డిఎం పరామర్శించారు. ఈ సందర్భంగా దహన సంస్కారాల నిమిత్తం రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని రవి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అకాల మృతి తమను కలిసివేసిందని సౌమ్యుడిగా పేరున్న ఆయన మృతి చెందడం దురదృష్టకరమని ఆవేదన చేశారు. రాబోయే రోజు ల్లో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి బాబురావు, ఏ డి సి రమణ తదితర ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకోవడానికి మాలలు పోరాటం చేయాలి



రేగొండ,మార్చి 03,మేజర్ న్యూస్(సూర్య): ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకోవడానికి ప్రతి ఒక్క మాల సోదరులు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో మిల్టెంట్ పోరాటం చేయాలని మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నగంటి మధుకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రేపాక గ్రామంలో తెలంగాణ మాల పోరాట సమితి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మధుకర్ మాట్లాడుతూ... షమిమి అత్తర్ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టడం లేదు అని ప్రశ్నించారు. మాలలను అణచి వేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. మందకృష్ణ మాదిగకు భయపడి గడువు పొడిగించామని మాల ఉపకుల మధ్య చిచ్చు పెడుతున్నారు అని అన్నారు. ప్రత్యక్ష యుద్ధానికి బయటకు రావలసిన ప్రతి ఒక్కరు మాల సైనికులై ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విరుద్ధంగా శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలను అణిచివేస్తే ఊరుకోమన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి ప్రతి మాల సోదరుడు సిద్ధం కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జోగుల సమ్మయ్య, వేముల నరేందర్, గుత్తికొండ రాములు, పొనగంటి అశోక్, గూడెపు సదయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళను సందర్శించిన దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్ పెక్టర్ కవిత



## స్వామి వారికి ప్రత్యేక పూజలు

గణపురం రూరల్, మార్చి 03 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను సోమవారం రాత్రి





దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్ పెక్టర్ నందనం కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ కవితను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గీత కార్మికులకు ఉపాధి ఉపాధిని దూరం చేస్తున్నారు

**తాటి చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా**

**అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 3 (మేజర్ న్యూస్): గీత కార్మికులకు ఉపాధికి దూరం చేస్తూ తాటి, చెట్లను ఈత చెట్లను అక్రమంగా నరకి వేస్తున్నారని తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా తాటి, ఈత చెట్లను నరికిన వారిపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని సోమవారం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జిల్లాలో తాటి, ఈత చెట్లను నరికిన వారిపై సెక్షన్ 27 ఆప్కారి చట్టం 1968 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ల పేరుతో తాటి, ఈత చెట్లను ఇష్టారాజ్యంగా నరికి వేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లాలోని ప్రతి



గ్రామంలో రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గీత కార్మికులకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని వేడుకున్నారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా తాటి చెట్లను నరికిన వెంటనే స్పందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

**ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు**



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),మార్చి03,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలకేంద్రంలో ఈ నెల 6 నుంచి 14 వరకు నిర్వహించేశ్రీ బుగులు వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు కోరారు. సోమవారం ఆయన అలాగే ధర్మకర్త మండలి సభ్యులు బ్రహ్మోత్సవాల నిర్వహించే స్థలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను చేశారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మి ప్రసన్న,అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్టేషన్ ఘనపూర్, మార్చి03,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని శివునిపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సెల్ఫ్ గవర్నమెంటు డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తామే స్వయంగా ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలు భోదించారు. తరగతిలో పిల్లలను నిశ్శబ్దంగా ఉంచి పాఠాలు భోదించడం ఎంత కష్టమో తాము ఉపాధ్యాయులుగా వ్యవహరించినప్పుడు ఆర్డమైందని విద్యార్థి ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ వో గా జె.అరవింద్,హెచ్ ఎం గా హాసిని,పీఈ టిగా వినయ్ లు వ్యవహరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు కుసుమ రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది ప్రవీణ్ కుమార్,శ్రీనాథ్, శ్రీకాంత్, కృష్ణవేణి,యాదగిరి, ఫకీర్దాస్,జ్యోతి, జానకి, అరుణ,సర్వర్ పాషా,శ్రీదేవి,ఉమారాణి,సిరేఖ,రవి, లక్ష్మి ప్రసాద్,శర్మ, నళిని బాయి,పీడి కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు క్రీడలు

**వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అందరూ తప్పకుండా పాల్గొనాలి**

**జిల్లా సంక్షేమాధికారి శిరీష**



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 3 (మేజర్ న్యూస్): మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5, 6వ తేదీల్లో ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 5.00 గంల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి కె శిరీష తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్, ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హై స్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శరేణు రాథోడ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలలో, ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మంచి విలువలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా కుమారి షీలా వైష్ణవి, కలెక్టర్గా పాము శృతి, డీఈఓ గా వివేక్, ఎంఈఓ గా రావుల చరణ్ ,ఏఏపిసి చైర్మన్ గా శీల రేష్మ, ఉపాధ్యాయులుగా సోమారపు వైష్ణవి, వెంకటేష్, శ్రీనిధి, అక్షయ, రాహుల్ ,మేనక ,సాత్విక్ ,శిరీష ,రాజశేఖర్ ,చరణ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చిన్నారులు పెద్ది హర్షిణి,ఉజ్వల్



పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పెద్ది లక్ష్మణ్- గౌతమిల కుమార్తె పెద్ది హర్షిణి, కుమారుడు పెద్ది ఉజ్వల్ కరాటే విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. తమిళనాడు రాజధాని చెన్నై లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నిర్వహించింది. అందులో పాల్గొని తమ ప్రతిభతో గోల్డ్ మెడల్స్,సర్టిఫికెట్స్ సంపాదించారు. ఈ చిన్నారులు హైదరాబాద్ బోడుప్పల్ లో ఓ ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నారు.బోడుప్పల్ షోటో కాన్ కరాటే క్లబ్ స్థానిక కరాటే మాస్టర్ నవీన్ కుమార్, లావణ్య, క్లబ్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, బోధి వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్స్ అందజేశారు. అంతకుముందు విద్యార్థులతో ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కరాటే మాస్టర్నవీన్ మాట్లాడుతూ బోడుప్పల్ విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించడానికి ముఖ్యంగా తల్లిదండ్రుల సహాయ సహకారాలు అని అన్నారు. అలాగే చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు చదువుతోపాటు కరాటే లో కూడా రానిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు.కుటుంబ సభ్యుల మరియు స్నేహితుల సహకారంతో పిల్లలు ఈ ఘనత సాధించారన్నారు.గిన్నిస్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులను కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు అభినందించారు.చిన్నారుల తండ్రి లక్ష్మణ్ కూడా టీవీ, సినిమా రంగంలో ఆర్టిస్టుగా రాణిస్తూ తమ పిల్లలను కరాటే విభాగంలో ప్రోత్సహిస్తున్నందుకు గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్



పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ఇంటర్మీడియట్ పరీక్షల సంబంధించి పాలకుర్తిలోని ఎగ్జామ్ సెంటర్ ను విజిట్ చేసి ప్రిన్సిపాల్ తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలు అన్ని తీసుకోవాలని సూచనలు చేసి అక్కడి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్, లింగ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా నిర్మించిన ఆలయంలో ఊరంతా పండుగ

### కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినపెద్ద గౌడ్ మెర్గుమల్లయ్య.....

నెల్లికుదురు మార్చి3 మేజర్ న్యూస్(సూర్య) శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయాన్ని మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా నిర్మించిగౌడ కుల సభ్యులందరం పండుగ చేసుకున్నామని మెర్గుమల్లయ్య అన్నారు.సోమవారం మండలంలోనిరామానుజపురంలోగత మూడు రోజులుగాపెద్ద గౌడ్ మెర్గు మల్లయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగాశ్రీ కంఠమహేశ్వర స్వామిపండుగను నిర్వహించుకుంటూ ఆఖరి ఘట్టంగా బోనాలుకన్నుల పండుగగా నిలిచాయి.అనంతరం మల్లయ్య మాట్లాడుతూమా తల్లిదండ్రులు మేరుగువెంకటయ్య,కొమురమ్మలజ్ఞాపకార్థంగా గుడి నిర్మించడం జరిగిందనిఅన్నారు.కంఠమహేశ్వర స్వామి పండుగలో భాగంగారెండు రోజులు కథలు నిర్వహించి,స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన,జల బిందెలు,బోనాలతోగౌడ కుల సభ్యులంతా సందడి చేశారని అన్నారు.స్వామివారి కళ్యాణం లో గ్రామస్తులందరూపాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని అన్నారు.ఈ



కార్యక్రమంలోసరుకొల్లగౌడ్ శీలం కరుణాకర్,గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ,ఉపాధ్యక్షులుపెద్ద సోమయ్య,కార్యదర్శి శీలం సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి బత్తిని అనిల్ గౌడ్,మెరుగు శ్రీధర్ గౌడ్,బొల్లం కవిత శ్రీనివాస్,బొమ్మెర శ్రీలత శ్రీనాథ్,గాత్రి,పల్లవి,భువన్,నదీష్ సాయి,భవిన్,గౌడ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య ఆలయాల ఆకస్మిక తనిఖీ





### ఆలయాలలో అర్చకులు నిత్యం పూజలు నిర్వహించాలి. ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ నందనం కవిత

మొగుళ్ళ పల్లి మార్చి 3 మేజర్ న్యూస్( సూర్య )మొగుళ్ల పల్లి మండలంలోని ఇస్సిపేట,మొగుళ్ళ పల్లి,అంకుషాపూర్, ములకలపల్లి,పిడిసిల్ల, నర్సింగపూర్,గుండ్ల కర్తి,కాసులపాడు, గ్రామాలతో పాటు మండ లంలోని 18 గ్రామాలలో ధూపదీప నైవేద్య ఆలయాలనుసోమవారం ఎండో మెంట్ ఇన్స్పెక్టర్ నందనం కవిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కవిత మాట్లాడుతూ దూపదీప నైవేద్య అర్చకులు నిత్యం అందుబాటులో ఉంటూ ఆలయాల్లో పూజలు చేయాలని సూచించారు. వారితో పాటు ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల మహదేవ్, జిల్లా ఉపాధ్యక్షులు కల్వకుంట్ల విజయ కుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల వంశీకృష్ణ, దెబ్బట వంశీధర్,మండలం లోని వివిధ ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా



### -పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి

దామెర:సూర్య(మేజర్ న్యూస్)దామెర మండలం దుర్గంపేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు ముత్యాల గణేష్ కొద్దిరోజులక్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా గణేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండు రాము,మాజీ వైస్ ఎంపీపీ మహమ్మద్ జాకీర్ అలీ, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు చల్లా వెంట పాల్గొన్నారు.

## డీజే సౌండ్స్ పెడితే జైలుకే..

### వివాహ, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోని, డీజే లను సీజ్ చేస్తాం

### పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి



పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య)ఇంటర్మీడియట్,పదవ తరగతి ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించొద్దని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజే ల యజమానులపై, వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపుతామని అన్నారు. కావున డీజే సౌండ్స్ నిర్వాహకులు, వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని ఆయన హెచ్చరించారు.

## అనుమానాస్పదంగా నర్స్ మృతి



పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం బమ్మెర గ్రామ శివారు లోని ఎల్లమ్మ గడ్డ తండా సమీపంలో ఆయన బాబు నగర్ తండాకు చెందిన నునావత్ సంధ్యతండ్రి చలపతి ఈ అమ్మాయి సోమవారం ఉదయం అనుమానస్పదంగా మరణించింది. విషయాలకు వెళ్తే నునావత్ చలపతికి ముగ్గురు కూతుర్లు చిన్న కూతురు అయిన సంధ్య హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పటల్లో నర్సుగా పని చేస్తూ తన తల్లిదండ్రులను పోషిస్తుంది.సికింద్రాబాద్ లోని పాసిగుట్ట కమాన్ దగ్గరలో ఒక రూమ్ లో ఉంటూ నర్స్ పనిచేస్తుంది. సోమవారం ఉదయం అనుమాదస్వరంగా చనిపోయి ఉన్నది. ఈ విషయాన్ని తెలుసుకున్న తండావాసులు తన్నీరు మున్నీరవుతున్నారు.

### వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో టెండర్లకు ఆహ్వానం

### ఈనెల 12న సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం



పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం లో 2025-2026 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా ద్రవ్యము లు, లడ్డు మరియు పులిహోర అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం ఈనెల 12న బుధవారం ఉదయం 11:30 గంటలకు ఆలయంలో సీల్డ్ టెండర్ కం. బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. పాల్గొనేవారు ఈనెల 11 న సాయంత్రం 5 గంటల లోపు వల్మిడి దేవస్థాన కార్యాలయంలో రూ.1000 చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందాలన్నారు..

## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.

### జీవితంలో ఎటువంటి ఆటుపోట్లనైన తట్టుకునే ధైర్యం క్రీడాకారులకు మాత్రమే ఉంటుంది.

### మహబూబాబాద్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి శ్రీనివాస్.



డోర్నకల్ మార్చ్ 03: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల గ్రామంలో కబడ్డీ క్రీడాకారుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గంధసిరి.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మొత్తం యువతీ,యువకుల పైనే ఆధారపడి ఉందని అన్నారు.కావున యువతీ, యువకులుచదువు,ఉద్యోగాలతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు క్రీడలతో మానసిక ఉల్లాసం,ఆరోగ్యం, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్తులో ఎటువంటి ఆటుపోట్లనైనా తట్టుకునే ధైర్యం క్రీడాకారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు.నేటి యువతీ,యువకులు తల్లిదండ్రులకు,గురువులకు, పెద్దలకు గౌరవించాలని. ఎటువంటి చెడు అలవాట్లకు పాల్పడవద్దని కోరారు.గతంలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామ,మండల,జిల్లా, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల వరకు వెళ్లి గొల్లచర్ల గ్రామ పేరు/ప్రతిష్టల కోసం కృషి చేశామని గంధసిరి శ్రీనివాస్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ఈసీ మెంబర్ కొడవండ్ల యాదగిరి, కబడ్డీ రాష్ట్రస్థాయి క్రీడాకారుడు భీమనబోయిన సాగర్, సీనియర్ క్రీడాకారులు గట్టయ్య, గూడూరు శ్రీనివాస్, శెట్టిపల్లి ఉప్పయ్య, భీమనబోయిన శ్రీశైలం, కబడ్డీ క్రీడాకారులు పగిడిపల్లి రామకృష్ణ,సందీప్, రాకేష్, యశ్వంత్, హరీష్, కరుణాకర్, అనిల్, ప్రవీణ్, పవన్, విజయ్, సంతోష్,మాలిక్, సంతోష్, గంధసిరి వాసు తదితరులు పాల్గొన్నారు..

## కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

### ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి డిమాండ్




దంతాలపల్లి మార్చి 03(సూర్య న్యూస్) మహబూబాబాద్ జిల్లాలో వివిధ క్వారీల్లో పనిచేస్తున్న కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు.భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మహబూబాబాద్ జిల్లాలోని వివిధ రకాల క్వారీల్లో సూపర్వైజర్లు, మిషన్ ఆపరేటర్లు, మిషన్ హెల్పర్లు, డెరిక్ క్రేన్ ఆపరేటర్లు, డంపర్, టిప్పర్ డ్రైవర్లు, జాకీ లేబర్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. అయితే ప్రమాదకరమైన ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు హెల్మెట్లు, గ్లాసులు, మాస్కులు, సేఫ్టీ షూలు వంటి వాటిని ఇవ్వకుండా పనిచేయిస్తున్నారని ఆరోపించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికులకు సరైన నష్టపరిహారం కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కార్మికుల హక్కులను ఉల్లంఘిస్తూ కార్మిక చట్టాల నిబంధనలను క్వారీల్లో పాటించడంలేదని ఆరోపించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించే దిశగాసాగునీరు అందివ్వాలి

### బీజేవైఎం రాష్ట్రకార్యదర్శి మదన్ లాల్

### రాష్ట్ర ఇరిగేషన్ డిప్యూటీ ఈఎన్ సి కివినతి పత్రం అందజేత



నెల్లికుదురు మార్చి 3మేజర్ న్యూస్(సూర్య) రైతుల సమస్యలు పరిష్కరించే దిశగాసాగునీరు అందివ్వాలనిబీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిమదన్ లాల్ అన్నారు.సోమవారంతెలంగాణరాష్ట్ర ఇరిగేషన్ డిప్యూటీ ఈఎంసి శ్రీనివాస్ ని హైదరాబాదులో బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ మర్యాదపూర్వకంగా కలిసి రైతుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూజిల్లా కేంద్రానికి డిబిఎం 48,10 ఆర్ వన్ కాలువలో పిచ్చి మొక్కలు పెరిగి పూడిక తీయకపోవడం వల్ల రైతులకు సాగునీటి ప్రవాహంతక్కువగా ఉందని,కాబట్టి చెరువులు కుంటలు నిండకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.డిబిఎం 48 కి రావలసిన వాట 2000 క్యూసెక్కులు వస్తుందని,జిల్లాలోని నెల్లికుదురు మండలానికి నలుగురు ఏఈలు కావలసి ఉండగాఒక్క ఏఈ ఉండడంతోరైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనిఈ విషయంపై ఇరిగేషన్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోవడంతోమీ వద్దకు తీసుకు రావడం జరిగింది అని అన్నారు.ఈ సమస్యలపై స్పందించిరైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.వారి వెంటమానుకోట పార్లమెంట్ కో కన్వీనర్ సింగారపు సతీష్,చీకటి మహేష్,సందీప్,సాయి,నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆర్ఎంపి గోపాల వెంకట్ రెడ్డి కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చేయూత

### రూ5. వేలు ఆర్థిక సహాయం అందజేత

### వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

### కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామంలో గ్రామీణ వైద్యుడు ఆర్ఎంపీ గోపాల వెంకటరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని నిరుపేదలకు, కులమతాలకతీతంగా నిస్వార్థమైన సేవలందిస్తూ పేదల పక్షాన అండగా నిలుస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్ కుమార్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్,నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,మునిష్ గౌడ్, తండ మహేష్, అశోక్, శ్రీనివాస్, చారి, ఐలయ్య, సురేష్, రెడ్డి, నాగరాజు, మురళి, దీపక్, శ్రీను, అరవింద్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి
### - పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ సైదులు, ఎస్ఐ సతీష్



మరిపెడ,మార్చి 03,మేజర్ న్యూస్(సూర్య):ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు మరిపెడ తహసీల్దార్ డి.సైదులు అన్నారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల,టీఎస్ మోడల్ కళాశాల మరిపెడ లను ఎస్ఐ సతీష్ తో పరిశీలించారు.ఛీఫ్ సూపరింటెండెంట్ ఆదేశానుసారం పరీక్ష సెంటర్ల వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు సమయానుసారం పరీక్షకు హాజరై ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని సూచించారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా..



నడి కూడ మార్చి 3 మేజర్ న్యూస్ సూర్య: నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ పర్శ కొమురయ్య కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను కొమురయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవుని హుండీలో డబ్బులు దొంగిలించిన దుండుగలు
### - కేసు నమోదు,దర్యాప్తు ముమ్మరం ఎస్సై పి.రాజు



దంతాలపల్లి మార్చి 3 (సూర్య న్యూస్ )దాట్ల గ్రామం లో పెద్దమ్మ తల్లి మరియు గంగాదేవి తల్లి గుడిలలో హుండీల్లో (రెండు హుండీ లలో కలిపి )నగదు సుమారు ఇరవై వేల రూపాయల వరకు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినారు, ఈ అంశం పై దాట్ల గ్రామానికి చెందిన పంజా బిక్షం వ్యక్తి,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయడతామని అన్నారు, అట్టి వ్యక్తులను చుసిన అనుమానిత వ్యక్తులు ప్రజలకు తెలిస్తే పోలీస్ వారికి తెలియ పరిచి ప్రజలు సహకరించాలని అన్నారు, దేవుని గుడిలో దొంగ తనానికి పాల్పడిన వ్యక్తిలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అంన్నారు

# బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపమే... రైతులకు శాపం....!



### యువ రైతు రాజు కుటుంబానికి అండగా ఉంటా....
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్ల పల్లి మార్చి 3 మేజర్ న్యూస్ (సూర్య ) గత పదేండ్ల బి ఆర్ఎస్ పాలనే నేడు రైతులకు శాపంగా మారి రైతు ఆత్మహత్యలకు కారణమైందని భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు . సోమవారం మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన అరికాంతపు రాజు అనే యువ రైతు గత వారం రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోగా ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు.ప్రభుత్వం నుండి ఎ లాంటి లబ్ధి వచ్చిన రాజు కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి పాలకులు చేసినటువంటి నిర్లక్ష్యం కారణంగా రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మన ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ , రైతు లకు పంట బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఖజానా ఖాళీ గుండు సున్నాగా చూపెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం అయినా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఎన్నో మేలు చేసి రైతులను అన్ని విధాలు ఆదుకుంటుంది రానున్న రోజుల్లో కూడా రైతులకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. లేనిపోని అబండాలు వేసినటువంటి ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దని రానున్న రోజుల్లో రైతులకు పెద్దపీట వేస్తామని ఆయన అన్నారు. మండల కేంద్రంలో మృతి చెందిన బండారి భీమయ్య కుటుంబానికి కూడా పరామర్శించారు.ఆయన వెంట చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ , మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, నడిగోడి రాము , యార అజయ్ రెడ్డి , శివ రెడ్డి, కొడారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారుల పాటల సిడి ఆవిష్కరణ



కమలాపూర్ మార్చ్ 03 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కన్నీటి వలబోత పాటల సిడి ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. నిరుద్యోగ కళాకారుల కన్నీటి వలబోత పాటల ఆడియోను ఉప్పల్ గ్రామానికి చెందిన బడిబాట రచయిత బండారి సుధాకర్ రచించి పాడారు. ఈ సందర్భంగా బండారి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకై తమ ఆటపాటలతో ధూంధాం కార్యక్రమాలతో ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆనాటి తెలంగాణ ఉద్యమ కళాకారులకు తొలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన చాలామంది కళాకారులకు ఉద్యోగ అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నిజమైన కళాకారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కళాకారులకు మాట ఇవ్వడం జరిగిందన్నారు. నిజమైన కళాకారులకు అవకాశాలు ఇవ్వాలని తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు నేర్నాల కిషోర్, సతీష్ నేతృత్వంలో ఉద్యమిస్తూ ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బెజ్జంకి సదాచారి, ముత్యాల అనిల్, పిట్టల భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలి



### స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
### కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ



నడికుడ మార్చి 3 మేజర్ న్యూస్ సూర్య: దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట తప్పకుండా మన తిప్పని నాయకత్వంలో 6 గ్యారంటీలను అమలు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చేస్తు అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నడికుడ కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నడి కూడ మండలం నర్సక్కపల్లి. కౌకొండ .సర్వాపూర్.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సర్వసభ్య సమావేశాలు గ్రామ కమిటీ అధ్యక్షులు కుమారస్వామి. మేకల చిరంజీవి. మనోహర్ స్వామి. ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడికుడా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతిపక్షాల అసత్యపు ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు వివరించాలి అని గ్రామాలలో కావలసిన అభివృద్ధి నిధులపై తీర్మానం చేసి అందజేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుప లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. మండల సమన్వయ కమిటీ సభ్యులుమలహాల్ రావు,మాజీ జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,నడికుడ మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి,పాడి ప్రతాప్ రెడ్డి, పెద్ద బోయిన రవీందర్ యాదవ్, పార్నెం తిరుపతి రెడ్డి,బొల్లె బిక్షపతి,చాడ తిరుపతి రెడ్డి, శ్రీలత మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ల పల్లి మార్చి 3 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్ల పల్లి మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన అన్నారపు నరసయ్య కుమారుడు చందు రిసెప్షన్ వేడుకకు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, బో ల్లపల్లి రాములు, బండి సుదర్శన్ గౌడ్, యార అజయ్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలనుసందర్శించిన అధికారులు



నెల్లికుదురు మార్చి3మేజర్ న్యూస్(సూర్య) ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి ఐదు నుండి ప్రారంభమయ్యే నేపథ్యంలోసోమవారం మండల కేంద్రంలోనిపరీక్ష సెంటర్ అయినటువంటి ప్రభుత్వజూనియర్ కళాశాలలోని పరీక్షలకు అవసరమయ్యే ఏర్పాట్లనుతహసిల్దార్ కే రాజు,ఎస్సైసిహెచ్ రమేష్ బాబు పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థులకు పరీక్షా సమయంలో అవసరమైనమౌలిక సదుపాయాలలో ఎటువంటి ఆటంకాలు ఉండకూడదనిసూచించారు .త్రాగునీటి సౌకర్యం,మరుగుదొడ్లు,కాంపౌండ్ వాల్ ఎలక్ట్రిసిటీ వంటి అంశాలనుక్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు.పరీక్షల సమయంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టాలనికళాశాల యాజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాలఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

## నాలుగవ బెటాలియన్ లో బ్యాట్మింటన్ పోటీలు



వరంగల్ ప్రతినిధి మార్చి3 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ జిల్లా లోని మామనూరు నాలుగవ బెటాలియన్ ఆవరణలో సోమవారం నుండి బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర హన్మకొండ వారు బెటాలియన్ లోని ఆఫీసర్స్ మరియు సిబ్బందికి బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా అడిషనల్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ పాల్గొని పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వీరన్న,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రవి, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, అశోక్,కృష్ణ బ్యాంక్ మేనేజర్ రమేష్, బెటాలియన్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నూ నావత్ రమేష్





గూడూరు మార్చి 3 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద నీలం వీరయ్య అనారోగ్యంతో చనిపోగా మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ ఎన్ రమేష్ మృతుని పార్థివ దేహానికి నివాళు లర్పించారు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దహన సంస్కారానికి తక్షణ ఆర్థిక సాయాన్ని అందించారు అనంతరం మండలంలోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన మాజీ వార్డు సభ్యులు ప్రవీణ్ తండ్రి తోపియా నాయక్ అనారోగ్యంతో మృతిచెందగా పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మికురాలు పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.



కేసముద్రం, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మునిసిపాలిటీ కార్యాలయం ముందు సిఐటియు అనుబంధ మున్సిపాలిటీ కార్మికుల మండల అధ్యక్షులు జాటోతు మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ధర్నాకు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ,సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ పాల్గొని మాట్లాడుతూ.. విధి నిర్వహణలో భాగంగా కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని అమీనాపురం ఎస్సీ కాలనీలో విధులు నిర్వహిస్తున్న కొమ్ము యాదమ్మ పై చెప్పుతో దాడి చేసి గాయపరిచిన అదే కాలనికి చెందిన మహిళను తక్షణమే అరెస్టు చేయాలని అన్నారు.గతంలో కూడా మున్సిపాలిటీ కార్మికులపై ఆమె దుర్భాషలాడిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సదరు మహిళపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సింగారపు యాకమ్మ,కుమారస్వామి, రాజు,శంకర్,కృష్ణ,ప్రశాంత్, బిర్రు కనక లక్ష్మి,టేకుల శ్రీనివాస్,సుంచు శ్రావణ్, లింగాడపు యాకయ్య, కొమ్ము భాస్కర్,తేళ్ల సంజీవ, దుర్గం వెంకన్న, కొంగర సౌందర్య, కవిత, లక్ష్మి,సత్తమ్మ,కే.యాకమ్మ, బానోతు వీరన్న, పట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మానుకోటకు గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కిన గంజాయి బ్యాచ్

### తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదన లక్ష్యంగా వ్యాపారం ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తూ పట్టుబడిన వైనం

గూడూరు మార్చి 03 మేజర్ న్యూస్ (సూర్య) : తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయి రవాణా చేస్తూ ఇద్దరు యువకులు పోలీసులకు పట్టుబడిన ఘటన సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ డి.ఎస్.పి సూచనల మేరకు గూడూరు మహబూబాబాద్ మధ్యలో మట్టెవాడ క్రాస్ రోడ్డు మచ్చర్ల గ్రామంలో పోలీసులు గంజాయి తరలిస్తున్నారని ముందస్తు సమాచారంతో వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనం మీద ఇద్దరు వ్యక్తులు సుమారు 05.440 కేజీల ఎండు గంజాయి తో పట్టుబడ్డారు కాగా వారు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు నుండి గూడూరుకు తీసుకువచ్చి మహబూబాబాద్ లో అమ్మడానికి వెళ్తూ మార్గమధ్యంలో పోలీసులకు చిక్కారు. ఈ సందర్భంగా నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. గూడూరు మండలానికి చెందిన మేడ సుజిత్ తండ్రి నారాయణ రావు 21 సంవత్సరాలు కాగా భూక్య మునేష్ తండ్రి వీరన్న వయసు 23 సంవత్సరాలు పొనుగోడు గ్రామ వాసిగా గుర్తించారు.



కాగా వారి దగ్గర నుండి 05.440 కిలోల ఎండు గంజాయి సుమారు 2,72,000 విలువగల గా గుర్తించారు నిందితుల నుండి బైకు రెండు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ మీడియా వారు సహకరించాలని గంజాయి డ్రగ్స్ గురించి ఎలాంటి సమాచారం అందిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు గంజాయి డ్రగ్స్ నిర్మూలనలో మీరు కూడా భాగస్వాములుగా ఉండి ఉన్నత భవిష్యత్తు కొరకు పాటుపడాలని అన్నారు ఈ ఆపరేషన్ లో గూడూరు సిఐ సూర్యప్రకాష్ ఎస్ఐ గిరిధర్ రెడ్డి సిబ్బంది విద్య నాయక్ రాజేష్ ప్రణీత్ అమృ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గూడూరు/ మార్చి 3 మెజర్మెంట్ (సూర్య) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారుఈ స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థుల ఉపాధ్యాయులు వివరించారు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా శివరాత్రి నాగరాజు, డీఈవోగా ధరావత్ దేవేందర్ వ్యవహరించడం జరిగింది. ఈ ఒక్కరోజు కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా పాల్గొని ఉపాధ్యాయులుగా పాఠాలు చెబుతూ తరగతి గదిలో ఎదుర్కొన్నటువంటి సంఘటనలను విద్యార్థులందరూ చెప్పడం జరిగింది. తరగతి గదిలో పాఠం బోధించడం అనేది ఎంతో ఎంతో కష్టంతో కూడుకున్నటువంటి విషయము అని, మేము ఒకరోజు చెప్పాలంటేనే రెండు మూడు రోజుల నుండి ప్రిపేర్ అయ్యి ఒక 45 నిమిషాలు చెప్పడానికి చాలా కష్టంగా అనిపించింది అని విద్యార్థులు చెప్పారు.



స్వయం పరిపాలన దినోత్సవం భాగంగా తెలుగు ఉపాధ్యాయులు డి ప్రభాస్ ఏ అంజి గణిత ఉపాధ్యాయులుగా వి నవీన్, వినోద్ కుమార్ ఏం రాజు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా రాజశేఖర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఆర్ చింటూ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు స్టాలిన్ వి శ్రీను జి వినయ్ జీ వర్షిత్ రఘు కిరణ్ నాగరాజు బి లోకేష్ బి రాహుల్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వృద్ధుడు మృతి

### మాజీ సర్పంచ్ అక్రమ పట్టా చేసుకున్నాడని మనస్థాపం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్న ముల్కనూర్ పోలీసులు

భీమదేవరపల్లి, మార్చి 03(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల బక్కయ్య పురుగుల మందు తాగడంతో ఆరోగ్యం క్షీణించి సోమవారం మృతి చెందాడు. మృతుని కొడుకు రాచర్ల భద్రయ్య పిర్యాదు ప్రకారం.. గ్రామ శివారులోని సర్వే నంబరు 87, 89లో 1.06 గుంటల భూమి బక్కయ్య అన్న కొడుకు మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య అక్రమ పట్టా చేసుకున్నాడు. భూమి తమ పేరా పట్టా చేయాలని పలుమార్లు పంచాయితీలు పెట్టిన సారయ్య నిరాకరించాడు. గత నెల 17న బక్కయ్య అన్న కొడుకైన సారయ్య ఇంటికి వెళ్లి



మా భూమి మాకు పట్టా చేయకపోతే పురుగుల మందు తాగి చచ్చిపోతానని బతిమాలాడు. ఈ క్రమంలో సారయ్య భార్య పద్మ చెప్పు చీపురుతో కొట్టి, నువ్వు చచ్చిన మాకేం కాదని తిట్టింది. మనస్థాపం చెందిన బక్కయ్య అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా సోమవారం ఆరోగ్యం క్షీణించడంతో మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నగా చిలువేరు సమ్మన్న

## వివాహానికై 50 కేజీల బియ్యం అందజేత

## నిస్వార్థ సేవ చేస్తున్న మనసున్న మంచి నాయకుడు

## చిలువేరు సమ్మి గౌడ్

## కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధరావత్ శంకర్

## కాంగ్రెస్ నాయకులు నునావత్ లక్ష్మణ్



కేసముద్రం, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం భవాని గడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని శివశంకర్ నగర్ లో బండారి స్వప్న, దివంగత సంపత్ ల కూతురు అనూష వివాహము చేయుటకు ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావత్ శంకర్,కాంగ్రెస్ నాయకులు నూనావత్ లక్ష్మణ్ లు చిలువేరు సమ్మి గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆ పేదింటి ఆడ బిడ్డ వివాహానికి ఒక అన్నగా తను అందుబాటులో లేకున్నా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులతో 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు. ఈసందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్,కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ కేసముద్రం మండలంలో నిరుపేదలు ఆపదలో ఉన్నారని తెలిసిన,లేదా ఎవరైనా బాధిత కుటుంబాలు ఉన్న వారి దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి నిస్వార్థమైన సేవా గుణంతో తాను చేస్తున్న సేవలు అభినంద నీయమని,ఇలాంటి వ్యక్తులే సమాజానికి కావలసినవారని,వారికి మా తరపున మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండేటి కళాధర్,రవి,నునావత్ జలంధర్,నీలం సురేష్, జల్లె వెంకటేష్,బండారి సంతోష్,జల్లే యాకయ్య, సతీష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చిత్రపటాలకు క్షీరాభిషేకం..



కేసముద్రం, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా మామునూరులో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ లోని జ్యోతిరావు పూలే సెంటర్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారత పౌర విమానాయ శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి, జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్,మండల అధ్యక్షులు ఉప్పు నూతల రమేష్, మండల ప్రధాన కార్యదర్శిలు గాంధీ వెంకట్ రెడ్డి, బోగోజు నాగేశ్వర చారి మాట్లాడుతూ... మామునూరులో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనగిరి ఉపేందర్, మండల మండల ఉపాధ్యక్షులు వేముల సతీష్ రెడ్డి, నాయకులు బచ్చు లక్ష్మీనారాయణ, మల్యాల రాములు, మహమ్మద్ ఖాసీం, రోజ్జోజు చారి, వేల్పుల ఐలు, గొట్టం వెంకన్న, బానోత్ రమేష్, బెజ్జం సురేష్, పల్స రవి గౌడ్, ముడావత్ అశోక్, కంచ సురేందర్, సింగంశెట్టి మధు, దాసరి వెంకన్న, జంగిటి అనిల్, బొల్లోజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి...



కేసముద్రం,మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లాలో వివిధ క్వారీల్లో పని చేస్తున్న కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ లో భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కేసముద్రంలో ఆయన మాట్లాడుతూ మహబూ బాబాద్ జిల్లాలోని వివిధ రకాల క్వారీల్లో సూపర్వైజర్లు, మిషన్ ఆపరేటర్లు, మిషన్ హెల్పర్లు, డెరిక్ క్రేన్ ఆపరేటర్లు, డంపర్, టిప్పర్ డ్రైవర్లు, జాకీ లేబర్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. అయితే ప్రమాదకరమైన ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు హెల్మెట్లు, గ్లాసులు, మాస్కులు, సేఫ్టీ షూలు వంటి వాటిని ఇవ్వకుండా పనిచే యిస్తున్నారని ఆరోపించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికులకు సరైన నష్టపరిహారం కూడా ఇవ్వడంలేదని ఆరోపించారు. కార్మికుల హక్కులను ఉల్లంఘిస్తూ కార్మిక చట్టాల నిబంధనల ను క్వారీల్లో పాటించడం లేదని ఆరోపించారు. కొన్ని క్వారీల్లో బండరాళ్లను పేల్చేందుకు అనుమతి లేకున్నప్పటికీ ఇష్టారాజ్యంగా భారీ పేలుళ్లతో బండరాళ్లను పగులగొడుతున్నారని అన్నారు. దీనివల్ల చుట్టుపక్కలనున్న ప్రజల ఇళ్లలోని సామాగ్రి కదులుతూ భయభ్రాంతులకు గురవుతున్నారని, కొన్ని ఇళ్లగోడలకు పగుళ్లు వస్తున్నాయని తెలిపారు. ప్రతి క్వారీలో కార్మికుల రక్షణ చర్యలు తీసుకునే, నిబంధనలను పాటించే విధంగా మీరు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కార్మికుల సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేయాలనే తెలియకుండా పోతోందని, ప్రతీ క్వారీలో సంబంధిత అధికారి పేరు, సెల్ నెంబరు కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఆయన వెంట మరో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



పాలకుర్తి మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ఎల్లమ్మ గడ్డ తండా సమీపంలోని బాబునగర్ తండాకు చెందిన నునావత్ చలపతి- బుజ్జి ల ముగ్గురు కూతుర్లు చిన్న కూతురు సంధ్య వయసు (22) సోమవారం ఉదయం అనుమానస్పందంగా హైదరాబాద్ లో మృతి చెందింది.. సంధ్య హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తూ ఆమె మృతి చెందింది.. బాబునగర్ తండకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నునావత్ చలపతి గారికి మనోధైర్యం ఇచ్చి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసిచైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ బొమ్మెర, పెద్దతండ(బి) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సురేష్,లకావత్ రవి, ఏఎంసి డైరెక్టర్ బానోతు రమేష్,వంగల అశోక్,శివరాత్రి కొమురయ్య,బానోత్ అనిల్,కుంట శ్రీను,వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కంఠమహేశ్వరునికి బోనాలు





గీసుగొండ మార్చ్ 3 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ఎలుకుర్తి హవేలీలో కాటమయ్య ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గౌడ కులస్తులు తమ ఆరాధ్య దైవంగా పూజలందుకునే సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామికి గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బోనాల మహోత్సవం కన్నుల పండుగగా జరుపుకున్నారు. ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు బోనం తయారు చేసి నెత్తిన బోనాలను పెట్టుకొని డప్పు వాయిద్యాలు నడుమ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని వన మైసమ్మ, రేణుకా ఎల్లమ్మ, దేవత మూర్తులను పూజించి అభిషేకాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్ద మనుషులు బోడిగే శోభన్ బాబు,బొడిగే సదానందం,భీమగాని రామచందర్,భీమగానీ యాదగిరి, గౌసుగొండ జంగయ్య, భీమగాని రాజు,బండి రాజు కుల సంఘం యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.